

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

PRGI NO: APTEL/26/A5450

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...



రిపోర్టర్లు కావలెను


జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

Contact Number
9059328777



విజయవాడ గురువారం 3-09-2026 సంపుటి: 02 సంచిక : 63 వెల: 2 రూ పేజీలు :04 సంపాదకులు: కట్ట హిమ పావని

Vijayawada Thursday, 3-09-2026 Volume :02 Issue: 63 RS: 2 Pages:04 Editor : Katta HimaPavani


# మళ్లీ వార్ సెగలు


02

- భగ్గుమన్న పశ్చిమాసియా
- టెహ్రాన్‌లోని సైనిక స్థావరాలపై అమెరికా దాడులు
- ప్రతీకారేచ్ఛతో రగిలిన ఇరాన్..
- జోర్డాన్, బహ్రెయిన్, ఇరాక్, కువైట్‌లోని యూఎస్ లక్ష్యాలపై ఎటాక్
- హార్ముజ్‌ను ట్రంప్ జలసంధిగా మార్చాలా?
- ప్రజల్ని ప్రశ్నిస్తూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్ట్


## ఉత్తరాంధ్రను ముద్దాడిన

# గోదారమ్మ

### అనకాపల్లికి చేరిన గోదారమ్మకు సీఎం జలహారతి

- పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు జలాలు
- 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు.. 9.23 లక్షల మందికి తాగునీరు
- బీళ్లన్నీ పంట పొలాలుగా మారతాయి: చంద్రబాబు
- సింహాచలం, అరసవల్లి వరకు గోదావరి జలాల తరలింపు
- గోదావరి జలాలతో ఉత్తరాంధ్రకు కొత్త జలకళ
- సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం: సీఎం
- గోదావరి - కృష్ణా సహా అన్ని నదుల అనుసంధానం
- భవిష్యత్తులో 8 లక్షల ఎకరాలకు నీరందించడమే లక్ష్యం
- జలాలకు సీఎం ప్రత్యేక పూజలు.. సాష్టాంగ నమస్కారం

"అనకాపల్లి బెల్లమంత తియ్యగా ఎప్పటికీ ఈ రోజు గుర్తుంటుంది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. నిండు మనసుతో దీవెన ఫలితంగానే అనకాపల్లికి గోదారమ్మ వచ్చింది. వెలిగొండతో కృష్ణమ్మను తరలించి మార్కాపురం జిల్లాకు నీళ్లు ఇచ్చాం. తూర్పు కనుమలు, అడవులు, నదులు, హైవేలను దాటుకుని గోదావరి వచ్చింది. వచ్చే ఏడాది నాటికి సింహాద్రి అప్పన్న చెంతకు గోదావరి జలాలు తీసుకెళ్తాం. అరసవల్లి సూర్యనారాయణ చెంతకు కూడా గోదావరి జలాలు తీసుకెళ్తాం."
చంద్రబాబు, ముఖ్యమంత్రి

02



02

### 4న జీఎస్ఎల్వీ-ఎఫ్17

## రాకెట్ ప్రయోగం

- తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ వి.నారాయణన్
- ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్న ఇస్రో
- జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ ప్రయోగం
- సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం
- జియో ప్లాట్‌ఫామ్‌పై ప్రయోగిస్తున్న తొలి భారతీయ ఉపగ్రహం ఈఓఎస్-05
- భూమి పరిశీలనకు ఉపగ్రహం ద్వారా కీలక చిత్రాల సేకరణ
- ప్రయోగం విజయవంతం కావాలని శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్


02

## ఊబర్‌లో 3,300 ఉద్యోగాల కోత..

- రోబోటాక్సీల పోటీ నేపథ్యంలో భారీగా సిబ్బంది తగ్గింపు
- 10 శాతం ఉద్యోగులను తొలగించనున్న ఊబర్
- కొవిడ్ తర్వాత ఇదే అతిపెద్ద ఉద్యోగాల కోత
- మేనేజ్‌మెంట్ స్థాయిలను సరళీకరించేందుకు నిర్ణయం
- సంస్థాగత సంక్లిష్టతను తగ్గించడమే లక్ష్యమన్న సీఈవో
- భవిష్యత్ వృద్ధి, ఆవిష్కరణలకు పొదుపు వినియోగం



## నేడు ఏపీ కేబినెట్ భేటీ..

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కీలక నిర్ణయాలకు అవకాశం
- అమరావతి అభివృద్ధి ప్రతిపాదనలపై మంత్రివర్గం చర్చ
- సెంట్రల్ లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్‌కు రూ.596 కోట్లు
- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.533 కోట్లు
- రైతుల ప్లాట్లలో బీటీ రోడ్ల నిర్మాణంపై నిర్ణయం
- మంగళగిరి--తాడేపల్లికి తాగునీటి సరఫరాపై చర్చ
- ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ కోసం భూసేకరణ ప్రతిపాదనలు
- మున్సిపల్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపైనా సమీక్ష
- సోషల్ మీడియా దుష్ప్రచారంపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం


ఏపీ బ్యూరో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. అమరావతి రాజధాని అభివృద్ధికి సంబంధించిన పలు సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదముద్ర వేయనుంది. రూ.596 కోట్లతో సెంట్రల్ లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుతో పాటు, రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు మరో రూ.533 కోట్లు కేటాయించేందుకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రైతుల ప్లాట్లలోని చిన్న రోడ్లలో సీసీ రోడ్లకు బదులుగా బీటీ రోడ్లు నిర్మించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అమరావతిలోని స్టోరేజ్ ట్యాంకుల నుంచి మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్‌కు తాగునీరు అందించేందుకు,

-మిగతా 2 లో

## దానం కాదు..

# పరిహారం కావాలి



02

- భారత్, చైనా, అమెరికాతో మాకు ముప్పు
- కాలుష్యాన్ని విపరీతంగా వెదజల్లుతున్నాయి
- ఇటీవలి వరదలకు కారణమయ్యాయి
- ఆ మూడు దేశాలు నష్ట పరిహారం చెల్లించాలి
- నేపాల్ విదేశాంగ మంత్రి డిమాండ్
- ఐరాసను ఆశ్రయించే దిశగా నేపాల్ పీఎం
- 1,127కు చేరుకున్న మృతుల సంఖ్య
- మూడు నదుల ఉగ్రరూపంతో వరద ముప్పు



## వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

- గొడ్డలి పార్టీ సొంతవాళ్లను చంపి మనపై నెడుతోంది!
- టీడీపీ కేడర్ అప్రమత్తంగా ఉండాలి
- డీఎస్సీ ఆరోపణలపై చర్చకు రండి
- 'స్థానిక'లో కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలి
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదు
- నరసరావుపేట నియోజకవర్గ సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్

. నరసరావుపేట

సొంత బాబాయిని, పార్టీ కార్యకర్తలను చంపి ఆ నెపాన్ని మనపై వేసే ప్రబుద్ధుడు జగన్ అని తెలుగుదేశం పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గొడ్డలి పార్టీ అరాచకాలన్నింటినీ ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. నరసరావుపేట నియోజకవర్గ కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ దుష్ప్రచారాలను టీడీపీ కేడర్ సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**డీఎస్సీ ఆరోపణలపై ధైర్యంగా చర్చకు రండి**

150 రోజుల్లో విజయవంతంగా మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

-మిగతా 2 లో


02

### రామ మందిరం తొలి సీఈవోగా

## జితేంద్ర మిశ్రా

ఆపరేషన్ సిందూర్‌లో వెస్టర్న్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా సేవలు

- జితేంద్ర మిశ్రా నియామకానికి శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆమోదం
- ఎయిర్ మార్షల్‌కు కీలక బాధ్యతలు
- విరాళాల చోరీ ఆరోపణల నేపథ్యంలో ట్రస్ట్ సమావేశం
- ముగ్గురు కొత్త ట్రస్టీల నియామకం
- మహేష్ భాగ్‌చంద్కా, మదన్ మోహన్ పాండే, నిర్మలా యాదవ్‌కు చోటు
- రామ మందిర నిర్వహణలో సీఈవోది కీలక పాత్ర
- దేశ ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గర్వంగా ఉందన్న జితేంద్ర మిశ్రా

## బీసీ మహిళ కాబట్టే

# కుట్రలు

### అందుకే టార్గెట్ చేశారు

- అన్ని విషయాలు ఖర్గేకు వివరించా
- నా కూతురు వ్యాఖ్యలకు నన్ను బాధ్యురాలిని చేయొద్దు
- నాపై మాట్లాడిన నేతలకూ నోటీసులు ఇవ్వాలని కోరా
- పదవిలో కొనసాగించాలని ఖర్గేను అడిగాను
- మీడియాతో మంత్రి కొండా సురేఖ వెల్లడి



న్యూఢిల్లీ,

బీసీ మహిళను కాబట్టే తనను టార్గెట్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన కూతురు చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదన్నారు. తెలంగాణ కాంగ్రెస్‌లో తనపై కొనసాగుతున్న వివాదానికి తెరదించుకునేందుకు మంత్రి కొండా సురేఖ ఢిల్లీ వేదికగా తన వాదనను హైకమాండ్ ముందు బలంగా వినిపించినట్లు వెల్లడించారు. సమావేశం అనంతరం సాయంత్రం మీడియాతో మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసు, తనపై వచ్చిన ఫిర్యాదులు, తన కుమార్తె చేసిన వ్యాఖ్యలపై తనను బాధ్యురాలిని చేస్తున్నారని, వాటిపై వివరణ ఇచ్చానన్నారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్

-మిగతా 2 లో

PRGI NO:APTEL/26/A5450
తెలుగు దిన పత్రిక

# ఊబర్‌లో 3,300 ఉద్యోగాల కోత..

**-రోబోటాక్సీల పోటీ నేపథ్యంలో భారీగా సిబ్బంది తగ్గింపు**
**-10 శాతం ఉద్యోగులను తొలగించనున్న ఊబర్**
**-కొవిడ్ తర్వాత ఇదే అతిపెద్ద ఉద్యోగాల కోత**
**-మేనేజ్‌మెంట్ స్థాయిలను సరళీకరించేందుకు నిర్ణయం**
**-సంస్థాగత సంక్లిష్టతను తగ్గించడమే లక్ష్యమన్న సీఈవో**
**-భవిష్యత్ వృద్ధి, ఆవిష్కరణలకు పొదుపు వినియోగం**




**న్యూఢిల్లీ**

రైడ్ హైలింగ్ వ్యాపారంలోకి రోబోటాక్సీల ప్రవేశాన్ని ఎదుర్కొనేందుకు, కొవిడ్-19 మహమ్మారి తర్వాత తన అతి పెద్ద కోతలలో భాగంగా ఊబర్ టెక్నాలజీస్ దాదాపు 3,300 మంది ఉద్యోగులను అంటే 10 శాతం సిబ్బందిని తొలగించనుంది. ఈ కోతల ద్వారా మేనేజ్‌మెంట్ స్థాయిలు సులభతరం అవుతాయని, వేగవంతమైన వృద్ధి సమయంలో నిర్ణయాలు తీసుకోవడంలో సంస్థాగత సంక్లిష్టతను తగ్గిస్తాయని సంస్థ సీఈవో ఖోస్రోషాహి బుధవారం ఉద్యోగులకు రాసిన నోట్‌లో తెలిపారు. కాగా పలు టెక్ ఎగ్జిక్యూటివ్‌ల మాదిరిగా ఖోస్రోషాహి ఈ ఉద్యోగ కోతలకు ఏఐ కారణమని చెప్పలేదు. ఈ నిర్ణయం భవిష్యత్తులో కీలక వృద్ధికి, నూతన ఆవిష్కరణలకు, తిరిగి పెట్టుబడులు పెట్టడానికి అవసరమయ్యే పొదుపును సృష్టిస్తుందని అన్నారు. అమెరికాలో అదిపెద్ద రోబో టాక్సీ ఆపరేటర్ వేమోతో ఉబర్‌కు పోటీ పెరుగుతున్నందున ఉబర్ ఈ నిర్ణయం తీసుకున్నదనే వార్త వినిపిస్తోంది.

# నేడు ఏపీ కేబినెట్ భేటీ..

**మొదటి తరువాయి**

అలాగే డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ ఏర్పాటు కోసం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. రాజధానిలోని వివిధ గ్రామాల్లో 42 ఎకరాలను ప్రైవేట్ సంస్థల ద్వారా అభివృద్ధి చేయడంతో పాటు, తాడికొండ, కాంతేరు గ్రామాల్లో ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ వెళ్లే భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశం ఉంది.

తాజా రాజకీయ పరిణామాలపైనా..

క్యాబినెట్ ఎజెండా ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ అంశాలపై సమీక్షించనున్నారు. ముఖ్యంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన తాజా పరిస్థితులు, సర్వే ప్రక్రియ మరియు సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంపై మంత్రులకు సీఎం కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

**మొదటి తరువాయి**

రాబోయే రోజుల్లో మరో 3 డీఎస్సీలు ఇస్తామని తెలిపారు. డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేసి పారిపోవడం కాదని, వాస్తవాలు ఉంటే ధైర్యంగా నిలబడి చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో గ్రూప్ -1, గ్రూప్ -2 పోస్టులు భర్తీచేసే బాధ్యత కూడా తీసుకుంటామని అన్నారు.

**కార్యకర్తలకు తగిన గుర్తింపు, సంక్షేమం**

కార్యకర్తల అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యం ఇస్తామని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరినీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని లోకేష్ తెలిపారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో మై టీడీపీ యాప్ ద్వారా పనిచేసే కేడర్‌ను గుర్తిస్తున్నామన్నారు. హెల్త్ చెకప్‌లలో అనారోగ్య సమస్యలు ఉన్న కార్యకర్తలకు ఆపరేషన్లు చేయించి, జీవితాంతం ఉచితంగా మందులు అందిస్తామని హామీ ఇచ్చారు. 'కొందరు రెడ్‌బుక్ అంటే భయపడుతున్నారు. ఇది కార్యకర్తలకు ఇచ్చిన హామీ కాదు, యువగళంలో సుమారు వంద మీటింగ్ లలో ఈ విషయాన్ని చెప్పా, చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు' అని లోకేష్ స్పష్టం చేశారు.

**స్థానిక ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించాలి**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నడూ లేనివిధంగా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించాలని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. భవిష్యత్తులోనూ జనసేన, బీజేపీలతో కలిసే ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. అలాగే చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రజలతో కనెక్ట్ కావాల్సిన బాధ్యత కేడర్ పై ఉందని అన్నారు. ఎన్నికల్లో విజయం కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలని సూచించారు. డోర్ టు డోర్ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు.

**బీసీలకు తీరని ద్రోహం చేసిన జగన్**

వైసీపీ అధినేత జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో బీసీలకు తీరని ద్రోహం చేశారని, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 10 శాతం తగ్గించి సుమారు 17 వేల పదవులకు వారిని దూరం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానం చేస్తే, దానిని కూడా వైసీపీ నేతలు కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. 2019-24 మధ్యకాలంలో బీసీ బిడ్డలను వైసీపీ నాయకులు అతి కిరాతకంగా హత్యారారని ఆరోపించారు. అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు రేపల్లెలో అమర్‌నాథ్ గౌడ్ ను కిరోసిన్ పోసి తగలబెట్టారని, అలాగే తోట చంద్రయ్య, నందం సుబ్బారావులను దారుణంగా హత్య చేశారని గుర్తుచేశారు. మాజీ మంత్రి అప్పులరాజు కుమారుడు యాక్సిడెంట్ చేసి పారిపోతే మరొకరిని ప్రవేశపెట్టారని, ఆ ప్రమాదంలో చనిపోయిన యాదవ సామాజికవర్గ వ్యక్తి కుటుంబాన్ని కనీసం ఆదుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం రవాణాలో అక్రమ సొమ్మును కోడలి ఖాతాలో జమ చేసినందుకే కారుమూరు నాగేశ్వరరావును ఈడీ జైలుకు పంపిందని, అయితే ఆ నెపాన్ని కూడా మనపైనే వేస్తున్నారని పేర్కొన్నారు. జగన్ బడా చోర్ అయితే కారుమూరు నాగేశ్వరరావు చోటా చోర్ అని వ్యాఖ్యానించారు. వైసీపీ చేసే ఇటువంటి దుష్ప్రచారాలు, అబద్ధాలపై టీడీపీ కార్యకర్తలంతా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని లోకేష్ పిలుపునిచ్చారు.

# ఉత్తరాంధ్రను ముద్దాడిన గోదారమ్మ

అనకాపల్లి,

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రలోకి చేరాయి. పాయకరావుపేట క్రాస్ రెగ్యులేటర్ వద్ద సీఎం చంద్రబాబు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. పవిత్ర జలాలను శిరస్సుపై చల్లుకుని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాలువలో పుష్పాలు, పసుపు, కుంకుమ సమర్పించి జలహారతి ఇచ్చారు. రైతులు, మహిళలు, స్థానికులు పుష్పాలతో గోదావరి జలాలకు స్వాగతం పలికారు. జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం చేయగా.. రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం రైతులతో కలిసి రెగ్యులేటర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ జలాలతో తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి జిల్లాల్లో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9.23 లక్షల మందికి తాగునీరు అందుతుంది. తాండవ, వరాహ, శారదా నదులు, ఏలేరు కాలువపై సైఫన్లు, ఆక్విడెక్టులు నిర్మించారు. ఎడమ కాలువ నిర్మాణానికి రూ.4,192 కోట్లు ఖర్చయ్యాయి. అనకాపల్లి జిల్లాలోని 110 చెరువులను నింపనున్నారు. పుష్కర ఆయకట్టు కింద 1.48 లక్షలు, ఏలేరు కింద 80 వేలు, పంపా కింద 12 వేలు, తాండవ, వరాహ, మామిడిగెడ్డ కింద 46,620 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. విశాఖ, అనకాపల్లి అవసరాలకు 23.44 టీఎంసీల నీటిని తరలించనున్నారు.

**ఉత్తరాంధ్రలో బీళ్లన్నీ ఇక పంటలే**

సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. గోదావరి జలాలతో ఉత్తరాంధ్రలోని బీళ్లన్నీ పంట పొలాలుగా మారతాయని అన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి చేరిన గోదారమ్మను సింహాచలం, అరసవల్లి వరకు తీసుకెళ్లి వంశధారకు అనుసంధానిస్తామని చెప్పారు. తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు అందిస్తామని, మరో రూ.800 కోట్లతో ఎడమ కాలువ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. తాళ్లపాలెంలో భూ వివాదాన్ని పరిష్కరించి నిర్వాసితులకు పునరావాసం కల్పించామన్నారు.

**కూటమి వచ్చాకే పోలవరానికి శాప విముక్తి**

2014లో ఏడు ముంపు మండలాలను రాష్ట్రంలో విలీనం చేసిలా కృషి చేసి, 2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తి చేశామని చంద్రబాబు తెలిపారు. 2019లో వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రాజెక్టును విధ్వంసం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం ద్వారా ప్రజలే పోలవరానికి శాప విముక్తి కల్పించారని అన్నారు.

గంటలు, రోజుల వారీ లక్ష్యాలతో ఎడమ కాలువ పనులు పూర్తి చేశామని, దీనిని విస్తరించి ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అనుసంధానం చేస్తామని చెప్పారు. రూ.3,200 కోట్లతో 12 ప్రధాన ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. గత రెండేళ్లలో సాగునీటి రంగంలో రూ.25 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. గోదావరి - కృష్ణా సహా అన్ని నదులను అనుసంధానం చేస్తామని ప్రకటించారు.

**ఇక ఉత్తరాంధ్రకే వలసలు**

నీరు పుష్కలంగా ఉంటే పరిశ్రమలు, ఉద్యోగాలు, ఉపాధి పెరుగుతాయని సీఎం అన్నారు. విశాఖ, అనకాపల్లికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. మూలపేట పోర్టుల ద్వారా తూర్పు తీరాన్ని మధ్య ఆసియాతో అనుసంధానిస్తున్నామన్నారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా.. ఈ ప్రాంతానికే వలసలు వచ్చే పరిస్థితి వస్తుందని చెప్పారు.

విశాఖ ఏఐ పట్నంగా, గూగుల్ హబ్‌గా, నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా ఎదుగుతుందని చంద్రబాబు తెలిపారు. డేటా సెంటర్లకు నీటి కొరత వస్తుందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అన్ని డేటా సెంటర్లకు 5 టీఎంసీల నీరు సరిపోతుందని, ఎడమ కాలువ రోజుకు 2 టీఎంసీల నీటిని తరలించగలదని వివరించారు.

# దానం కాదు.. పరిహారం కావాలి

**-భారత్, చైనా, అమెరికాతో మాకు ముప్పు**
**-కాలుష్యాన్ని విపరీతంగా వెదజల్లుతున్నాయి**
**-ఇటీవలి వరదలకు కారణమయ్యాయి**
**-ఆ మూడు దేశాలు నష్ట పరిహారం చెల్లించాలి**
**- నేపాల్ విదేశాంగ మంత్రి డిమాండ్**
**- ఐరాసను ఆశ్రయించే దిశగా నేపాల్ పీఎం**
**- 1,127కు చేరుకున్న మృతుల సంఖ్య**
**- మూడు నదుల ఉగ్రరూపంతో వరద ముప్పు**




ఖాట్మండ్:

వరద నష్టాలకు పరిహారం చెల్లించాలని చైనా, అమెరికా, భారత్ దేశాలను నేపాల్ డిమాండ్ చేసింది. ప్రపంచంలో పెద్ద మొత్తంలో కాలుష్యాన్ని వెదజల్లే దేశాల్లో ఆ మూడు దేశాలు ముందు వరుసలో నిలిచాయని ఆరోపించింది. భోట్కోసీ నదీ ప్రాంతంలో ఇటీవల చోటుచేసుకున్న ప్రాణాంతక వరదలకు వాతావరణ నష్టపరిహారం కోరింది. ఈ వరదల్లో కనీసం 1,127 మంది మరణించారు. వేలాదిమంది గల్లంతయ్యారు. నేపాల్-చైనా సరిహద్దు దగ్గర భారీ రాత్రి, మంచు కొండచరియలు విరిగిపడటంతో వరదలు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మూడు నదుల్లో నీటి మట్టం ప్రమాదకర స్థాయిని దాటడంతో నేపాల్‌కు వరదముప్పు పొంచి ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో నష్టపరిహారం రాబట్టే విషయంలో ఖాట్మండు గట్టి పట్టుదలతో ఉందని వెల్లడించాయి. నష్టపరిహారం కోసం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి ప్రధానమంత్రి బలేంద్ర బాలెన్ షా వెళ్లే అవకాశం ఉంది. ఆయన వ్యక్తిగతంగా రసువా వరదలను హైలైట్ చేసి వాతావరణ న్యాయం, నష్టపరిహారం కోరే ప్రతిపాదన ప్రస్తుతం చర్చలో ఉంది. నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖానాల్ ప్రకారం దేశం సహాయం నుంచి న్యాయం, నష్టపరిహారం వైపు దౌత్య విధానాన్ని మార్చుకుంటోంది. ఇది దానం కాదు, చట్టపరమైన, నైతిక బాధ్యత. ప్రపంచంలో అత్యధిక ఉద్గారాలు విడుదల చేసే దేశాల్లో చైనా మొదటి స్థానంలో, అమెరికా రెండో స్థానంలో, భారత్ మూడో స్థానంలో ఉన్నాయి. నేపాల్ లాంటి హాని కలిగే దేశాలకు నష్టపరిహారం ఇవ్వాల్సిన చారిత్రక బాధ్యత ఈ దేశాలకు ఉందని శిశిర్ ఖానాల్ అన్నారు. ఐక్యరాజ్యసమితి నష్టం, నష్టపరిహార నిధిని కూడా నేపాల్ ఆశ్రయించింది. పునర్నిర్మాణానికి నాలుగు నుంచి ఐదు బిలియన్ డాలర్లు అవసరమవుతాయని అంచనా. సకాలంలో సహాయం పంపినందుకు భారత్, చైనా దేశాలకు ప్రధానమంత్రి బాలెన్ షా కృతజ్ఞతలు తెలిపారు. అయినప్పటికీ వాతావరణ నష్టపరిహారం కోసం అంతర్జాతీయ వేదికలపై పట్టుదలతో వాదిస్తామని విదేశాంగ మంత్రి శిశిర్ ఖానాల్ స్పష్టం చేశారు. హిమాలయ హిమానీనదాలు కరిగిపోతే గంగ, త్రిశూలి వంటి నదులపై ఆధారపడిన 200 కోట్లకు పైగా దక్షిణాసియా ప్రజల నీటి భద్రత శాశ్వతంగా దెబ్బతింటుందని హెచ్చరించారు.

# మళ్లీ వార్ సెగలు

**- భగ్గుమన్న పశ్చిమాసియా**
**- టెహ్రాన్‌లోని సైనిక స్థావరాలపై అమెరికా దాడులు**
**- ప్రతీకారేచ్ఛతో రగిలిన ఇరాన్..**
**- జోర్డాన్, బహ్రెయిన్, ఇరాక్, కువైట్‌లోని యూఎస్ లక్ష్యాలపై ఎటాక్**
**-హోర్ముజ్‌ను ట్రంప్ జలసంధిగా మార్చాలా?**
**- ప్రజల్ని ప్రశ్నిస్తూ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పోస్ట్**



వాషింగ్టన్

పశ్చిమాసియా మళ్లీ భగ్గుమంది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. మొన్నటి వరకు తగ్గుముఖం పట్టిన ఘర్షణలు మళ్లీ ఉధృతమయ్యాయి. ఇరాన్‌లోని ఇస్లామిక్ రివాల్యూషనరీ గార్డ్ కోర్ప్స్ స్థావరాలు, వైమానిక రక్షణ వ్యవస్థలు, రాడార్ కేంద్రాలు, కమ్యూనికేషన్ మౌలిక వసతులు, సముద్ర సామర్థ్యాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా సేనలు భారీ దాడులు జరిపింది. కాగా, ప్రతిగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో అమెరికా సైనిక లక్ష్యాలపైకి విరుచుకుపడింది. జోర్డాన్, బహ్రెయిన్, ఇరాక్, కువైట్ ప్రాంతాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, అమెరికా ప్రయోజనాలకు సంబంధించిన ప్రాంతాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో 11 మంది మృతిచెందినట్లు సమాచారం. ఈ దాడులు జులై తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన అత్యంత తీవ్రమైన ప్రత్యక్ష సైనిక ఘర్షణగా మారాయి. ప్రస్తుత ఘర్షణకు హోర్ముజ్ జలసంధి కీలక కేంద్రంగా మారింది. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత వ్యూహాత్మకమైన ఈ మార్గంలో ఇరాన్ మైన్లను ఏర్పాటు చేయడానికి, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడానికి ప్రయత్నించిందని అమెరికా ఆరోపిస్తోంది. దీనికి ప్రతిస్పందనగా అమెరికా ఇరాన్‌కు చెందిన సముద్ర వనరులు, ఆయిల్ ట్యాంకర్లపై కూడా దాడులు చేసినట్లు తాజా నివేదికలు చెబుతున్నాయి.

ఇరాన్‌లోని సిరిక్ ప్రాంతం సమీపంలో జరిగిన అమెరికా దాడిలో ఓ వివాహ వేడుకకు సంబంధించిన ప్రాంతం దెబ్బతిని పలువురు పౌరులు మరణించినట్లు ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. చిన్నారితో సహా పౌరులు మృతి చెందినట్లు స్థానిక నివేదికలు పేర్కొంటున్నాయి. అయితే అమెరికా మాత్రం పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయలేదని స్పష్టం చేసింది. పెళ్లింటిపై అమెరికా చేసిన బాంబు దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ప్రతిజ్ఞ పూనింది.

ట్రంప్ జలసంధిగా మార్చేద్దామా?

హోర్ముజ్ జలసంధిపై అమెరికాకు దాదాపు పూర్తి నియంత్రణ ఉందని, ఇరాన్ చర్యలను తిరస్కరిస్తూ, టెహ్రాన్‌కు వ్యతిరేకంగా తిరగబడాలని ట్రంప్ పిలుపునిచ్చారు. ఈ వ్యూహాత్మక జలమార్గం అమెరికా సైనిక నియంత్రణలో ఉన్నందున, హోర్ముజ్ జలసంధికి ట్రంప్ జలసంధిగా పేరు మార్చాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సూచించారు. ఇప్పుడు ఇది అమెరికా నియంత్రణలోకి వచ్చింది కాబట్టి, మనం హోర్ముజ్ జలసంధి పేరును ట్రంప్ జలసంధిగా మార్చాలా??? అమెరికాలాగే, ఇది కూడా మునుపెన్నడూ లేనంత వేడిగా మారుతుంది! అని ట్రూత్ సోషల్‌లో ఒక పోస్ట్‌లో ట్రంప్ రాశారు.

# బీసీ మహిళ కాబట్టే కుట్రలు

**మొదటి తరువాయి**

వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌ను కూడా కలిసి విషయాలన్నీ వివరించినట్లు సురేఖ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌ను కలవాలని ప్రయత్నించినప్పటికీ ఆయన బిజీగా ఉండటంతో భేటీ కాలేకపోయానని, తాను ఖర్గేను కలిసి కిందకు వచ్చేలోపి ఆయన వెళ్ళిపోయారని చెప్పారు. ఈ విషయంపై ఖర్గే సానుకూలంగా స్పందించారని తెలిపారు. చూద్దాం అన్నారని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని సురేఖ వెల్లడించారు. తన కుమార్తె వివాహం జరిగి ఇండిపెండెంట్‌గా జీవిస్తున్న వ్యక్తి అని, ఆమె తన అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే హక్కు కలిగి ఉందని, ఆమె మాట్లాడిన దానికి నాకు షోకాజ్ ఇవ్వడం బాధ కలిగించిందని చెప్పారు. బీసీ మహిళగా తాను తన వాదనను అధిష్టానం ముందు చెప్పుకున్నానన్నారు.

తెలంగాణలో బీసీల రాజకీయ ప్రాధాన్యతను కూడా ఆమె ప్రస్తావించారు. తాను మంత్రిగా సమర్థంగా పనిచేస్తున్నానని, తనపై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని, తనకు అప్పగించిన శాఖలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నానని మంత్రి సురేఖ చెప్పారు. అందువల్ల తనను మంత్రి పదవిలో కొనసాగించాలని ఖర్గే, మీనాక్షినటరాజన్‌ను కోరినట్లు వెల్లడించారు. మరోవైపు తనపై ఫిర్యాదులు చేసిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీసీసీ తనపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసిన అంశంపై స్పందిస్తూ.. తనకు షోకాజ్ ఇవ్వడమే తప్పని, ఫిర్యాదుల ఆధారంగా పీసీసీ ఆ విధంగా సిఫారసు చేసిందని వ్యాఖ్యానించారు.

పార్టీ తననేమీ అడగలేదని, వాళ్లు అడిగినప్పుడు, ఆ సమయంలో పరిస్థితిని బట్టి తన నిర్ణయం ఉంటుంది అని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి నేరుగా టికెట్లు ఇస్తానని ప్రకటిస్తున్న అంశంపై ప్రశ్నించగా.. అది పార్టీ అంతర్గత వ్యవహారమని, దానిపై తాను వ్యాఖ్యానించబోనని చెప్పారు.

## 4న జీఎస్ఎల్‌వీ-ఎఫ్17
# రాకెట్ ప్రయోగం

**-తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్ వి.నారాయణన్**
**-ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్న ఇస్రో**
**-జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 19వ ప్రయోగం**
**-సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం**
**-జియో ప్లాట్‌ఫామ్‌పై ప్రయోగిస్తున్న తొలి భారతీయ ఉపగ్రహం ఈఓఎస్-05**
**-భూమి పరిశీలనకు ఉపగ్రహం ద్వారా కీలక చిత్రాల సేకరణ**
**ప్రయోగం విజయవంతం కావాలని శ్రీవారిని దర్శించుకున్న ఇస్రో చైర్మన్**




తిరుమల

సెప్టెంబర్ 4వ తేదీన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఈ నేపథ్యంలో ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ ఇవాళ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. జీఎస్ఎల్వీ కేటగిరీలో ఇది 19వ రాకెట్ కావడం విశేషం. ఈ రాకెట్ ద్వారా నింగిలోకి ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని తీసుకెళ్లనున్నారు. జియో ప్లాట్‌ఫామ్‌పై ప్రయోగిస్తున్న తొలి భారతీయ ఉపగ్రహం ఈఓఎస్-05 అని నారాయణన్ తెలిపారు.సబ్-జీటీవో కక్ష్యలోకి ఈఓఎస్-05 శాటిలైట్‌ను ప్రవేశపెట్టనున్నారు. సతీశ్ ధావన్ స్పెస్ సెంటర్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17ను ప్రయోగించనున్నారు. దీని పేలోడ్ ఫేరింగ్ 4 మీ డయామీటర్లు ఓగీవ్‌గా పేర్కొన్నారు. ఈఓఎస్-05 అనేది ఎర్త్ అబ్జర్వేషన్ స్పేస్‌క్రాఫ్ట్. దీని ద్వారా భూమిను పరిశీలించనున్నారు. జియోసింక్రోనస్ ఆర్బిట్ నుంచి ఈ శాటిలైట్ ఇమేజ్‌లను తీస్తుంటుంది.

# రామ మందిరం తొలి సీఈవోగా జితేంద్ర మిశ్రా

**అయోధ్య, సెప్టెంబర్ 2**



అయోధ్య రామ మందిరం తొలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈవో)గా మాజీ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా నియామకాన్ని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ బుధవారం ఆమోదించింది. దేవరియాకు చెందిన మిశ్రా ఆపరేషన్ సిందూర్ సమయంలో వెస్టర్న్ ఎయిర్ కమాండ్ అధిపతిగా ఉన్నారు. రామ మందిరంలో విరాళాల చోరీ జరిగినట్టు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తన మూడవ సమావేశాన్ని బుధవారం నిర్వహించింది. ఈ సందర్భంగా ముగ్గురు కొత్త ట్రస్టీలను ట్రస్ట్ ప్రకటించింది. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నారు.ఢిల్లీకి చెందిన మహేష్ భాగ్‌చంద్కా, అయోధ్య న్యాయవాది మదన్ మోహన్ పాండే, ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్న షికోహాబాద్‌కు చెందిన నిర్మలా యాదవ్ ట్రస్టీలుగా నియమితులయ్యారు. విశ్వ హిందూ పరిషద్(వీహెచ్‌పీ) మాజీ అధ్యక్షుడు అశోక్ సింఘాల్‌కు బంధువైన మహేష్ భాగ్‌చంద్కా 2020లో రామ మందిర భూమిపూజ సందర్భంగా నిర్వహించిన ధార్మిక కార్యక్రమంలో ఆయన ప్రధాన యజమానిగా వ్యవహరించారు. 2024 జనవరి 22న రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో కూడా ఆయన యజమానిగా వ్యవహరించారు. దేశ ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు ఈ కొత్త బాధ్యతను స్వీకరించేలా ప్రేరణ ఇచ్చిందని జితేంద్ర మిశ్రా(రిటైర్డ్) అన్నారు.

# హెచ్ఐవీ మరియు ఎయిడ్స్‌పై బుర్రకథ రూపంలో అవగాహన కార్యక్రమం





పర్యవేక్షించిన దిశా క్లస్టర్ ప్రోగ్రాము మేనేజర్ పి.బాలాజీ

**అమలాపురం, సెప్టెంబర్ 2, (నేటి దర్శిని):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని వేపచెట్టు వీధిలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.శాంతి రాజశ్రీ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెచ్ఐవీ మరియు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూచనలతో దిశా, జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ ప్రివెన్షన్ యూనిట్ సహకారంతో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని మరియు సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ పి బాలాజీ విద్యార్థులకు హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, ఎలా సంక్రమించదు, హెచ్ఐవీ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై గల అపోహలు, హెచ్ఐవీ సోకిన వారికి అందుబాటులో ఉన్న చికిత్సా సేవలపై అవగాహన కల్పించారు. అలాగే సుఖవ్యాధులు, క్షయ వ్యాధి, డ్రగ్స్ వినియోగం, హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపకూడదనే అంశాలను వివరించారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెచ్ఐవీ మరియు ఎయిడ్స్‌కు సంబంధించిన పలు ఉచిత సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 1097 టోల్‌ఫ్రీ నంబర్, హెచ్ఐవీ మరియు ఎయిడ్స్ చట్టం 2017, ఏఆర్‌టీ మందుల కేంద్రాలు తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రేమానందం కళాజాత బుర్రకదా రూపంలో కళాశాలలో మరియు బస్టాండ్ ప్రాంతంలోనూ విద్యార్థులకు,ప్రజలకు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. జనకళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ టి ఐ సిబ్బంది కరపత్రాలను పంపిణీ చేసి, క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయించడం ద్వారా సెల్ఫ్ రిస్క్ అసెస్‌మెంట్ ఫారంను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో దిశా,జనకళ్యాణ్ ప్రాజెక్ట్ సిబ్బంది, ఏఎన్ఎం కె. వెంకటరమణ, ఔట్రీచ్ స్టాఫ్ ఏం వి. జ్యోతి, కే. శ్రీనివాస్ పీర్ ఎడ్యుకేటర్ గుర్రాల అమల, రామసత్యనారాయణ ఏం. శ్యామల, కౌన్సిలర్, గవర్నమెంట్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తాళ్ళరేవు చెరువుగట్టు సెంటర్ లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం

**తాళ్లరేవు,సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన తాళ్లరేవులో చెరువుగట్టు సెంటర్ లోని దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద బుధవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం తాళ్లరేవు మండల వైయస్సార్సీపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి చేసిన చిరస్మరణీయ సేవలను



మననం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు జడ్పిటిసి మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్,రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పెట్ల సూర్యనారాయణ రాజు,తాళ్ళరేవు మండల పార్టీ అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, మాజీ ఎంపిటిసి బొంతు వీర మోహన్,మాజీ ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్,సీనియర్ నాయకులు పోతుల రత్నకుమారి,చిట్టూరి చలపతి,రెడ్డి సతీష్,నాగేశ్వరరావు,వెంకటరమణ,కొల్లు శ్రీనివాస్,రామకృష్ణ, చంద్రశేఖర్,జగదీష్, బ్రహ్మాజీ,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి కోట ప్రాశస్త్యంపై.. వివిధ పోటీల నిర్వహణపై సంప్రదింపులు

**గుత్తి (గుంతకల్లు), సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** ఈనెల 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని గుత్తిలో నిర్వహించనున్న ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా, గుత్తి కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గుత్తి కోట ప్రాశస్త్యంపై వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాన్ తో గుత్తి కోట సంరక్షణ సమితి ప్రతినిధులు సంప్రదించారు.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుభాన్ మాట్లాడుతూ, గుత్తి కోట చారిత్రక ప్రాశస్త్యాన్ని ప్రపంచ నలుమూలలకు విస్తృతంగా తెలియజేయడానికి విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల్లో చరిత్రపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు గుత్తి కోట గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయడానికి ఈ పోటీలు దోహదపడతాయని తెలిపారు.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు తమ ప్రాంత చరిత్ర,



వారసత్వం గురించి తెలుసుకునే అవకాశం ఇలాంటి కార్యక్రమాల ద్వారా లభిస్తుందని అన్నారు. గుత్తి కోట చరిత్రను విద్యార్థులు తెలుసుకొని, దానిని ఇతరులకు తెలియజేయడం అభినందనీయమని పేర్కొన్నారు.
గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షులు విజయభాస్కర్ మాట్లాడుతూ, చిత్రలేఖనం ద్వారా గుత్తి కోట చరిత్ర, వైభవాన్ని ప్రతిబింబించే ఎన్నో అద్భుతమైన చిత్రాలు విద్యార్థుల చేతుల్లో రూపుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ చిత్రాలను వాటి సృష్టికర్తల పేర్లతో భవిష్యత్‌లో ప్రచురించేలా ప్రోత్సహించడంతో పాటు, చిత్రాలపై విద్యార్థులకు ఉన్న కాపీరైట్, మేధోసంపత్తి హక్కులను పరిరక్షించేందుకు గుత్తి కోట సంరక్షణ సమితి అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు. తద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులు రూపొందించిన చిత్రాలకు గుర్తింపు లభించడంతో పాటు, రాబోయే రోజుల్లో గుత్తి కోటకు సంబంధించిన చరిత్ర పుస్తకాలు, ప్రచార సామగ్రిలో వాటిని ఉపయోగించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.
అలాగే వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు, గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు, సమితి గౌరవ సలహాదారులు బాబా ఫక్రుద్దీన్, సమితి గౌరవ సభ్యులు డోలాక్ షఫీ, సమితి సభ్యులు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పుడు సమాచారంపై మహిళల సమావేశం.

**అవస్తవాలను ఖండించిన వి ఓ ఏ ల యూనియన్.**

**పోలీసులకు ఫిర్యాదు.**

**శిరివెళ్ళ. సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో గల ఎస్సీ కాలనీలో కరుణ మహిళ పొదుపు లక్ష్మి గ్రూపు సభ్యులు లీడర్లు వీవోఏలు వెలుగు సిసి తదితరులు బుధవారం తప్పుడు సమాచారాన్ని పబ్లిసిటీ చేసినందుకు సమావేశం అయ్యారు. కరుణ పొదుపు గ్రూపు నుండి సభ్యురాలి భర్త చేస్తున్న ఆరోపణలను పొదుపు మహిళలు, వివోఏలు ఖండించారు. కరుణ గ్రూపు సభ్యురాలు అయినటువంటి శోభారాణికి స్త్రీ నిధి 50,000 పొదుపు లోను 50,000 ఇచ్చినట్లు తెలిపారు. అయితే సక్రమంగా చెల్లించకపోవడం వల్ల బ్యాంకు లింకేజీ లోను ఇవ్వలేదన్నారు. రెండు లక్షలు అవినీతి జరిగిందని అప్పులోను



చూపిస్తున్నదని పేర్కొనడం అవగాహన లోపం అన్నారు. గ్రూపులోని ఒక సభ్యురాలు వద్ద లక్ష రూపాయలు మరియు ఇతర వాటిల్లో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించకపోవడం వల్లనే వారికి రుణం ఇవ్వలేదని అన్నారు. బ్యాంకు నుండి శోభారాణి అకౌంట్ కు లోను జమ చేయలేదన్నారు. రుణమే ఇవ్వలేదు, అప్పు ఎలా ఉంటుందని పొదుపు మహిళా గ్రూప్ సభ్యులు ప్రశ్నించారు. ఆరోపణలు వచ్చిన కారణంగా లోన్ క్లోజ్ చేయడానికి మహిళలందరూ సిద్ధమై సుమారు 15 లక్షలు చెల్లించటానికి సిద్ధపడగా సభ్యురాలు వద్ద ఒక లక్ష తీసుకున్న రుణం తిరిగి చెల్లించడంలో జాప్యం చేయడం వల్ల లోన్ క్లోజ్ చేయలేదన్నారు. కరుణ పొదుపు లక్ష్మి గ్రూపులో ఎటువంటి అవినీతి గాని అక్రమాలు గానీ జరగలేదని గ్రూపు సభ్యులు మరియు కరుణ గ్రూపు లీడర్లు గిత్తల ప్రియాంక కొమ్ము మేరమ్మ తెలియజేశారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు తరలిరండి.



**ఆళ్లగడ్డ. సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో ఈ నెల 4వ తేదీన నిర్వహించే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు భక్తాదులందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్ట్ ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం అత్యంత వైభవ సోపేతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ హాజరై శ్రీకృష్ణ గీతోపదేశాన్ని భక్తులకు ఉపదేశిస్తారన్నారు. అలాగే 4వ తేదీ శుక్రవారం ఉదయం మంగళహారతి, తొలి దర్శనం మరియు ప్రత్యేక భజనలు, ఉట్ల ఉత్సవం, అన్న ప్రసాద వితరణ, డప్పుల భజన, శ్రీ రాధా గోవిందులకు మహా శంఖాభిషేకం మహా హారతి 108 రకాల మహా నివేదన జన్మాష్టమి మహా ప్రసాద వితరణ, అనేక భక్తి సంకీర్తనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 5వ తేదీ శనివారము వైష్ణవ భజన కీర్తనలు, శ్రీ ప్రభుపాద అభిషేకము, వ్యాస పూజ, ప్రవచనము, మధ్యాహ్నం హారతి, 56 రకాల వంటకాల నివేదన, నందనోత్సవ విందు భోజనములు కలవు కావున పలు జిల్లాల నుంచి మరియు నంద్యాల జిల్లా నలుమూలల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీకృష్ణుని సేవకు పాత్రులవధురని కోరుచున్నాము. ముఖ్య గమనిక ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథిచే బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. శ్రీకృష్ణుని సేవకై ఎవరైనా ఆసక్తి కలిగి విరాళం అందజేయువారు ఇస్కాన్ టెంపుల్ లో మా సిబ్బందిని సంప్రదించవచ్చునని ఆయన కోరారు.

# గుత్తి నూతన మున్సిపల్ కమిషనర్ గా సురేంద్ర నియామకం



**గుత్తి(గుంతకల్లు), సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** గుత్తి మున్సిపల్ కమిషనర్ గా ఎన్ సురేంద్ర బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా కొనసాగిన జబ్బార్ మియా గతంలో 31వ తేదీన పదవీ విరమణ పొందారు. ఈయన స్థానంలో నెల్లూరు జిల్లా కావలి మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న సురేంద్రకు ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ గుత్తి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేసింది. దీంతో ఆయన బుధవారం గుత్తి మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లుగా 38 మంది ఎంపిక

**గుంతకల్లు, సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మొత్తం 38 మంది అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లుగా ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి -1 మస్తాన్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఎంపికైన వారి వివరాల జాబితా తమ కార్యాలయానికి అందిందన్నారు. ఇందులో సెకండరీ గ్రేడ్ ఇన్ స్ట్రక్టర్లుగా 22 మంది, స్కూల్ అసిస్టెంట్లుగా 16 మంది ఎంపికయ్యారన్నారు. వీరు తమకు కేటాయించిన పాఠశాలల్లో గురువారం ఉదయం వ్యక్తిగతంగా రిపోర్టు చేసుకోవాల్సిందిగా ఇప్పటికే వారికి సమాచారం అందజేశామన్నారు. అయితే ఎంపికైన వీరు ఈ అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లుగా మార్చి30 వ తేదీ, 2027 వరకు ఆ పోస్టుల్లో కొనసాగుతారని ఎంఈఓ -1 తెలిపారు.

# 6,7 తేదీల్లో.. గుమ్మనూరులో శ్రీశ్రీశ్రీ సుగాలి నాగమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట




**చిప్పగిరి, సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** మండల పరిధిలోని గుమ్మనూరు గ్రామంలో ఈనెల 6, 7 వ తేదీల్లో శ్రీశ్రీశ్రీ సుగాలి నాగమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గుమ్మనూరు బసప్ప, ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన సోదరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.ఈ మేరకు 6వ తేదీ ఆదివారం ఉదయం గంగపూజ, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవచనం, నాంది, హారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. అలాగే సాయంత్రం మహా స్నపనం, దీక్ష హోమం, ప్రదోషకాల పూజ, శయ్యాదివాసం, పుష్ప దావాసం, హారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. 7వ తేదీ ఉదయం 6.20 నిమిషాల నుండి 7.25 నిమిషాల వరకు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కార్యక్రమాలన్నీ కె. సుదీప్ స్వామి ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ఈ దేవతా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప, ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో హెచ్ఐవి మరియు ఎయిడ్స్ చట్టంపై శిక్షణా కార్యక్రమం



**తాళ్ళరేవు, సెప్టెంబర్ 2, ( నేటి దర్శిని )** బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా తాళ్లరేవులో బీమాబాయి మహిళా మండలి ప్రధాన కార్యాలయంలో హెచ్ఐవి నివారణ చట్టం 2017, ప్రభుత్వ ఆరోగ్య సేవలు మరియు సామాజిక భద్రత పథకాలపై హెచ్ఐవి గురైన వ్యక్తులకు మరియు దళిత బహుజన సమాజానికి అర్థ వార్షిక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీమాబాయి మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన మాట్లాడుతూ హెచ్ఐవి గురైన వ్యక్తులను నింద మరియు వివక్షతలకు గురి చేసినట్లయితే వారు చట్టపరంగా శిక్షార్హులన్నారు. విద్యాసంస్థల్లో గాని,పని ప్రదేశాల్లో గాని,నివాసముండే చోట గాని వారిని వేరు భావంతో చూడడం ద్వారా జైలు శిక్షకు గురవుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హెల్త్ ప్రోగ్రాం ఆర్గనైజర్ జి చంద్రకళ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా లభించే ఆరోగ్య సేవలు మరియు సామాజిక భద్రత పథకాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని ప్రజలు మరియు బీమాబాయి మహిళా మండలి సిబ్బంది పాల్గొన్నారు.



అందాల సోయగం.. శ్రద్దాదాస్ క్యూట్ ఫోటోలు..

# జైలర్ 2' రిలీజ్‌పై క్లారిటీ..

## -ఆ డేట్‌కి ప్రపంచవ్యాప్తంగా రజినీకాంత్ మాస్ జాతర!





సూపర్‌స్టార్ రజినీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది.ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడినట్లైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజినీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజినీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది.ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజినీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.



# రజనీ అభిమానులకు పండగ

## అక్టోబర్ 15న జైలర్-2 విడుదల




సూర్ స్టార్ రజనీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'జైలర్ 2'. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా 'జైలర్' సాధించిన ఘన విజయం తర్వాత సీక్వెల్‌పై అంచనాలు మరింత పెరిగాయి. అయితే గత కొద్ది రోజులుగా సినిమా విడుదలపై సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'జైలర్ 2'కు సంబంధించి ఇటీవల చిత్రబృందం నుంచి పెద్దగా ప్రమోషనల్ అప్‌డేట్స్ రావడం లేదు. దీంతో సినిమా అనుకున్న తేదీకి విడుదల కాకపోవచ్చనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగింది. రిలీజ్ డేట్ మారే అవకాశం ఉందంటూ అభిమానుల్లో కూడా కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా కీలక అప్‌డేట్ ఇచ్చి ఈ ప్రచారానికి చెక్ పెట్టారు. ముందుగా ప్రకటించిన తేదీ ప్రకారమే సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టం చేశారు. 2026 అక్టోబర్ 15న 'జైలర్ 2' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుందని చిత్రబృందం మరోసారి స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో సినిమా వాయిదా పడుతుందనే వార్తలకు తెరపడిన్లట్టైంది. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రావడంతో రజనీకాంత్ అభిమానుల్లో సందడి మొదలైంది. దసరా సీజన్‌కు దగ్గరగా ఈ సినిమా థియేటర్లలోకి వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్‌పై ట్రేడ్ వర్గాల్లోనూ అంచనా మొదలైంది. ఇప్పటికే 'జైలర్ 2' నుంచి విడుదలైన 'అలా బొలేలో' పాటకు మంచి స్పందన వచ్చింది. రజనీకాంత్ మాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా పాటను రూపొందించడంతో అభిమానుల్లో ఉత్సాహం పెరిగింది.ఇక రిలీజ్ డేట్‌ను అధికారికంగా మరోసారి ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రమోషన్లను వేగవంతం చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే మరిన్ని పాటలు, టీజర్, ట్రైలర్ వంటి అప్‌డేట్స్‌తో సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. 'జైలర్ 2'లో రజనీకాంత్‌తో పాటు భారీ తారాగణం భాగమవుతోంది. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్, మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్, విలక్షణ నటుడు ఎస్.జే. సూర్య, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, సీనియర్ నటి రమ్యకృష్ణ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఇతర ఇండస్ట్రీలకు చెందిన ప్రముఖ స్టార్లు ఈ ప్రాజెక్టులో భాగం కావడంతో 'జైలర్ 2'పై పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తి మరింత పెరిగింది.

# ఇన్ స్టాలో సబ్‌స్క్రిప్షన్ అందుకోసమే పెట్టాను..

## అసలు విషయం చెప్పిన విష్ణు ప్రియ..

తెలుగు చిత్రసీమలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న నటి విష్ణు ప్రియ, ఇటీవల ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తన ఇన్‌స్టాగ్రామ్ సబ్‌స్క్రిప్షన్, సోషల్ మీడియా ద్వారా వచ్చే ఆదాయం , తన వ్యక్తిగత జీవితంపై ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె రంభ ఊర్వశి మేనక చిత్ర బృందంతో కలిసి ప్రమోషనల్ ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. తన గురించి సాధారణంగా ప్రచారంలో ఉన్న "షోల కన్నా, మూవీస్ కన్నా కూడా విష్ణు ప్రియ సోషల్ మీడియా ద్వారా ఎక్కువ డబ్బులు సంపాదిస్తుంది" అనే వ్యాఖ్యపై ఆమె స్పందించారు. ఇది కేవలం తన ఒక్కదానికే కాదని, సోషల్ మీడియా ద్వారానే చాలా మంది సెలబ్రిటీలు టీవీ లేదా సినిమా ద్వారా వచ్చే దానికంటే ఎక్కువ సంపాదిస్తున్నారని ఆమె కుండబద్దలు కొట్టారు. బ్రాండ్‌లు, ప్రమోషన్ల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా ఉంటుందని, టీవీలో రెండు ఎపిసోడ్‌లకు వచ్చే ఆదాయం కన్నా సోషల్ మీడియాలో ఒక్క ప్రాజెక్ట్ ద్వారా ఎక్కువ లభిస్తుందని ఆమె వివరించారు. టీవీలో పడే కష్టానికి, సోషల్ మీడియాలో లభించే పర్క్‌లకు తేడా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. చాలా మందికి టాలెంట్ ఉన్నా అవకాశాలు లభించడం లేదని, కానీ తన ఫోన్ మాత్రం ప్రతిరోజూ అవకాశాలతో మోగుతుందని, ఇది తన అదృష్టమని పేర్కొన్నారు.వ్యక్తిగత విషయాల గురించి అడగ్గా, తన జీవితంలో గతంలో జరిగిన సంఘటనలను మార్చాల్సిన అవసరం లేదని విష్ణు ప్రియ దృఢంగా చెప్పారు. "నాకు జరిగిన ప్రతిదీ, మంచి అనుభవాలు, చెడు అనుభవాలు అన్నీ కలిపి నేను ఈరోజు ఉన్న వ్యక్తిని చేశాయి. అవి నాకు మరింత జ్ఞానం, సహనం, దయను అందించాయి" అని ఆమె పేర్కొన్నారు. గత అనుభవాలను మార్చడానికి తాను ఇష్టపడనని, కానీ భవిష్యత్తులో మాత్రం సరైన మార్గదర్శకత్వం కోరుకుంటున్నానని, మంచిని ఎంచుకోవడానికి, మంచి చేయడానికీ గైడెన్స్ కావాలని ఆమె అన్నారు. ముఖ్యంగా తన తల్లి మరణం తనను తీవ్రంగా ప్రభావితం చేసిందని, ఆ ఒక్క విషయాన్ని మార్చగలగలిగితే బాగుంటుందని భావిస్తున్నానని, ఆ తర్వాత దేవుడి ఇష్టమని ఆమె తెలిపారు. తాను చిన్నతనం నుంచీ అల్ప సంతోషిని అని, మ్యాథ్స్ రాదని, ఎంతో సోమరినని, డీమోటివేటెడ్‌గా ఉండేదానని విష్ణు ప్రియ వెల్లడించారు. తన కుటుంబం తాను ఏమైనా సాధిస్తుందని అస్సలు అనుకోలేదని తెలిపారు. అయినప్పటికీ, తాను ఏదో ఒకటి సాధించానని, పరిశ్రమలో 11-12 సంవత్సరాల తర్వాత కూడా అవకాశాలు లభిస్తున్నందుకు చాలా కృతజ్ఞతతో ఉన్నానని అన్నారు. తనకు ఒక్క కంప్లైంట్ కూడా లేదని, మంచి బాయ్‌ఫ్రెండ్ తప్ప అని సరదాగా వ్యాఖ్యానించారు. జాతకాన్ని తాను చాలా సీరియస్‌గా నమ్ముతానని, తనకు బాయ్‌ఫ్రెండ్ లేదని, కనీసం భర్త కూడా లేదని నవ్వుతూ చెప్పారు. తన అభిమానులు తన కోసం పూజలు చేస్తే ఒక మంచి అబ్బాయి లభిస్తాడని కూడా ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తాను 'ఊర్వశి' పాత్రలో ఉన్నానని, చాలా ప్రశాంతంగా, శాంతియుతంగా ఉండాలనుకుంటున్నానని విష్ణు ప్రియ చెప్పుకొచ్చారు.

# ఓటీటీలోకి పళ్ల బురుసు




సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం పళ్ళబురుసు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిశ్రమ స్పందనలకు పరిమితమైంది. ఇప్పుడీ సినిమా నెలరోజుల్లోపే సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ కథగా రూపొందింది. కథేంటంటే..: తెలంగాణలోని ఓ పల్లెటూరిలో ఉండే ఒంటరి వృద్ధుడు శంభు (సుధాకర్ రెడ్డి). పంటినొప్పితో ఆస్పత్రికి వెళ్లగా.. డాక్టర్ చికిత్స చేసి, కొన్ని మందులు రాసిస్తుంది. అలాగే పళ్ళు నొప్పి రాకుండా ఉండేందుకు వేపపుల్లతో కాకుండా టూత్ బ్రష్ వాడాలని చెబుతుంది. దీంతో ఆ పళ్ళ బురుసు (టూత్ బ్రష్) కొనిమ్మని తన కొడుకు తిరుపతి (మురళీధర్ గౌడ్)ని అడుగుతాడు. కానీ, ఆ కొడుకు వ్యక్తిగత సమస్యల్లో పడి తన తండ్రి మాటని నిర్లక్ష్యం చేస్తాడు. అది శంభుకి కోపాన్ని తెప్పిస్తుంది. సరిగ్గా అదే సమయంలో అతని కొడుకు తనని ఆహ్వానించకుండా మనవరాలి పెళ్లి జరిపించడంతో అవమాన భారంతో రగిలిపోతాడు. దీంతో పళ్ళ బురుసు కొనివ్వలేదన్న సాకుతో కొడుకుపై కేసు పెట్టేందుకు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతాడు శంభు. ఇక అక్కడి నుంచి ఆ వివాదం జిల్లా కోర్టుకు చేరుతుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనేది కథ.

Published and Owned by Katta Hima Pavani Published 19-8-35A,6th Lane, Old Raja Rajeshwaripeta, Vijayawada, NTR district, Andhrapradesh-520001 Printed at Neti Darshini Publications H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505, Editor: Katta Hima Pavani, PRGI NO: APTEL/26/A5450